ఆంధ్రభూమి వినోదాన్యాసాంతరాలు

ఆదివారం 22-10-1972

సీరియల్ నాటకం

'సర్వేజనాః సుఖినోభవంతు'

సి. ఏ. ఆర్.

పాత్రల వివరణ

గోవిందరావు: నిస్వార్థ సేవా సమితి ప్రెసిడెంట్ రామలింగాపురం గ్రామ గణ్యాయితీదారు

దశరథరెడ్డి: గోవిందరావు తమ్ముడు వ్యాపారంలో లాగనుడు. లక్షాధికారి

రామారావు: ఒకప్పుడు కలవకొటు రామయ్య. ఇప్పుడు రామారావు అండ్ కంపెనీ "వాపోల్టర్" పేరు మోసిన గవర్నమెంట్ కాంట్రాక్టరు

రంగారావు: హోం మినిస్టరీ బావమరిది పని చెప్పుకొంటుంటాడు కాంట్రాక్టుల పిత్తుడు. నేరేరావు

రవి: వ్యవసాయ పట్టభద్రుడు కొత్తగా కట్టిన ఎగ్రిక్యూటివ్ ఆఫీసర్. సివిల్ సర్వీస్‌లో అర్హుడు "లేకుంటే పెద్దాళ్లతో కీ కొట్టుకొంటాడు"

విప్లవశ్రీ: అసలు పేరు బాలాజీరావు అంటే కాంట్రాక్టుడి కొడుకులరావు పనికి అర్హుడు. వారపత్రిక "జనమోహన" పబ్లిషర్ మరియు ఎడిటర్

చిన్నారావు: గోవిందరావు మూడో తమ్ముడు "సర్వేజనాసుఖినోభవంతు" అనే చిత్రాన్ని తీస్తున్న విప్లవ మహారాజు.

రాయ: గోవిందరావు రెండో తమ్ముని కూతురు "పిగిలిన గాజు."

పోలరాజు-రాజు: లీడరు నమ్మకమైన కొడుకు

రంజాన్: డ్రైవర్

[ఈ నాటకంలోని పాత్రలు, వాస్తవ జీవితాలు, కల్పితం. ఎవరినీ ఉద్దేశించి కవి కాదు. [పాత్రధారి రచయిత]

మొదటి రంగం

[రంగస్థలం మీద గుడ్డివెలుగు రేడియో ముందు భాయ కుర్చీలో కూర్చొని విషాద సంగీతాన్ని వింటూంటుంది... చిన్నారావు మెల్లగా వచ్చి, గోడ పెన్నున్న స్విచ్చిని వేస్తాడు. లైటు వెలుగుగానే భాయ పులికిన్నడి లేచి ఆవేశ, లేచి నిలబడ్డాం అంటుంది...]

చిన్నా: ఏమిటి భాయా: ఇంట్లో అంత పెద్ద ఎలక్షన్ పార్టీ హడావుడి జరుగుతుంటే నీవేం ఇలా ఒంటరిగా చీకటిలో కూర్చున్నావ్. మా అన్నయ్య మరలా ఏదో అన్నాడా?

భాయ: (పొడిగా నవ్వుతూ) లేదు చిన్నారావ్! మనసు బాగుండకపోతేనూ!!

చిన్నా: కట్ కట్! ఆ దెలాగులే వదుంటాను. మనసు బాగుండటం బాగులేకపోవటం నాన్సెన్స్. తామసచేత లోపుండవ మనసు అద్దంలా చిదిః మన చేతులోనే మనిషి పుసుకోవచ్చు. లేదా ఆ చేతులోనే మనిని తుడుచుకోవచ్చు. అంతా మన చేతులోనే వుంది! నాకు తెలుసు! అన్నయ్య నీతో నాలుగు దినాలనుంచి ఏదో వాదిస్తున్నాడు ఏంటో నాకు చెప్పరాదూ!

భాయ: వాదించటానికి నేనెవర్ని? అరుదు నాకు ఆశ్రయమిచ్చిన మహానుభావులు

చిన్నా: మహానుభావులు "వారి విషయం నీకన్నా నాకుబాగా తెలుసు"... నీవొక పాము పడగ నీడలో చెరవని గుర్తుంచుకో

భాయ (ఖంగుబాటు చెప్పకుండా. పేలవంగా నవ్వుతూంది)

చిన్నా: మా అన్నయ్య పలుకులు వంచదార పలుకులా వుంటాయి! పెదాలపై పలుకులు తేనెపోసినట్లా వుంటాయి ఆ పెదాలవెనుక గుండెలో గరుకెదంతి విషం లోపల గోవిందరావు గొంతుక వినబడగానే ఆగిపోతాడు)

(గోవిందరావు భాయా భాయా' అంటూ పిలుస్తాడు.

చిన్నా: (పులికిన్నపడుతూ) అదిగో! అన్నయ్య రావిక వచ్చాడు రంగంలోనికి వినుస్తున్నటుంటే: వినుక గుమ్మంగుండా ఈ విభీషణుడు నిష్క్రమించడం మంచిది... వస్తా...

(చిన్నా: పాడావుడిగా వెళిపోతాడు)

(మరో గుమ్మంలో నుంచి "భాయా" అంటూ గోవిందరావు ప్రవేశిస్తాడు)

గోవిందరావు: ఏంటి అమ్మాయ్: అలాగే వుండిపోయావేమిటి?... రంగారావుగారు వచ్చి వెళ్లిపోయి రెండు రోజులైంది కదా! నిన్నే మొన్న తద్వారా గా ఆ చీర కట్టుకో ఆ చీరలో నీ వింగ్ బాగుంటావ్

భాయ: (మానా కంఠంతో) వద్దబాబాయ్

గోవిందరావు: అదిగో అ మాటే అనవద్దన్నాను... రంగారావుగారి విషయం నీకు తెలీదు... భాయ: బాబాయ్ నేనీ నాటకం ఆడలేను

గోవిందరావు: (బిగ్గరగా నవ్వుతూ) నాటకమా! బాగుంది! పెద్దలక్షణ పార్టీకి పిలవడం నాటకమా! నిన్నే! లిటి చీర మార్చుకొని రాపో

భాయ: బాబాయ్ "ఓ మాట" ఇందుకేనా నన్ను ఇక్కడకు తీసుకు వచ్చావ్?

గోవిందరావు: (ఉటువుగా భాయా! నీనాలా ఈ ఇంటికి వచ్చావో తలుసుకో నేను చెప్పినట్లు నడచుకోవడమే నీ వంతు దట్సాల్ ...(ఫోన్ మోగుతుంది)

గోవిందరావు: (రిసీవర్ అందుకొని) హల్లో! ఎవరూ? రంగారావుగారా? ఏ క్కడ నుండి మాటాడటం? స్టేషనునుండేనా? కారు పంపిదానుగా! ఎక్కడా ఆలస్యం చేయవద్దు. వేగిరం మన ఇందులోనే వచ్చేయ్ నిన్నే ఇక్కడే నిల్చున్నాను నీ వల

భాయ: బాబాయ్ నన్ను క్షమించు

గోవిందరావు: (బుజ్జగిస్తున్నట్లు) చదువుకొన్నావ్ ఎందుకు? నీకు తెలియదమ్మాయ్! మొన్ననే చెప్పాను నీకు రంగారావు హోం మినిస్టరు బావమరిది వీని చేతుల మీదుగానే పర్టీలు పంపకాలు జరుగుతూంటాయి వీడు తలచుకొంటే చాలు, చిటికెలో రోజు కొక కంట్రాక్టు చేతికి వస్తుంది అందులో లేవు ఎం ఎల్ ఎ ఎన్నికలో సీటు బావ అంటే నీవు సహాయం మన కెంతో అవసరం కాబట్టి (అంటూ సిగరెట్టు ముట్టిస్తాడు)

భాయ: కాబట్టి ఈ నాటకాన్ని...

గోవిందరావు: (చిరాకుగా) నాటకం నాటకం ఏమిటి? నాటకం? ఆదినం మీ అమ్మ ఈ నాటకాలాడే ...

భాయ: (దెబ్బ తిన్నట్టు) బాబాయ్ దయచేసి చల్లని స్వర్గాన వున్న మా అమ్మను ఏమనవద్దు మా అమ్మ ఎలాంటిదో నాకు తెలుసు

గోవిందరావు: (సిగరెట్టు పీకనలుముతూ) ఆ నాకూ తెలుసు దరిద్ర అల్ రిట్ ... బాబీ మానకొని) రంగారావు వచ్చే వేళైంది

[కారుహారన్ వినబడుతుంది] అదిగో వచ్చేశాడు ఈ వెళ్ళు [భాయ వెళుతుంది] ఆగు! చెప్పిన విషయం గుర్తు వుందికదూ!! నీవు ఎవరంటే ఈ లోకంలో నీకూ నాకూ మాత్రమే తెలుసు! పొరపాటున ఈ విషయాన్ని పెదవి దాటనిచ్చావా... ఊ...

[భాయ జవాబు ఇవ్వకుండా లోపలికి వెళుతుంది]

[విలువలనుంచి రంగారావు ప్రవేశం: పేర్వాని బద్దరు లాంగ్ కోటు పైన వేసు కోటు కోటు బొత్తానికి రోజాపువ్వు, నల్ల కళ్ళద్దాలు చేతిలో సిలాస్కంగా తప్పుకొనేందుకు చేతికర. వయస్సు 50 సంవత్సరాలుంటాయి]

గోవిందరావు: ఎదురుగా వెళ్ళి రండిరండి! మిమ్మల్ని గూర్చి ఏనాటి పేరాసే. ఇదే తొలిగా కలుసుకోవడం!!! మీకోసమే ఎదురు చూస్తున్నా ప్రయాణం కుశలాయేనా?

రంగా: ఏం కుశలాయే! కారులో వచ్చినా కుదుపులకు చచ్చానను! ఇదేకదా మీ ఆదరాభిమానం మీలాంటి వారిచ్చే పార్టీలకు విధిలేకుండా రావలసిందే కాని, లేకుంటే ఈ రోడుపై ఎవరు ప్రయాణం చేస్తారని...

గోవిందరావు 'రంజాన్' అని పిలుస్తాడు...)

గోవిందరావు: (రజాక్ రాగానే) బాబుగారి సూట్‌కేసు పిడుపై గదిలో వుంచు...

రంగా: బాట్ నేనొక గంట సేపు సాయంకాలమే తిరిగి వెళ్ళిపోవాలి

గోవిందరావు: ఏమిటి? బాగుంది! ఇప్పుడు వచ్చిందే వెళ్ళిపోవడమా! నోనో! సాయంకాలం నీ గౌరవార్థం పెద్ద మీటింగ్ ఒకటి అరేంజి చేసుంటేనూ

[రజాక్ సూట్‌కేసుతో వెళుతుంది]

రంగా: సారీ గోవిందరావుగారు మరో మారు...

గోవిందరావు: ఒక పని నేను చెప్పివిల్చా. మా భాయ నిన్ను పిల్చనిస్తుందా!!! ఆ మరిచి పోయాను (లోపలికి తిరిగి) భాయా! భాయ్! అని పిలుస్తాడు

రంగా: మా మినిస్టరు మీరిలు కోడ్ తూరు మ్యూయార్కులో వుంటున్నారుగా! దాన్ని చూసిచ్చేందుకు మా సతీమణి మినిష్టరును ప్రయాణం కట్టించింది! అందుకే మా మినిస్టరు సింగపూర్ కాన్ఫరెన్సుకు వస్తున్నాడు

గోవిందరావు: సింగపూర్ టూరా?

రంగా: అదేపారిస్ లండన్ న్యూయార్కు! న్యూయార్కులో మమ్మల్ని కలిసి అలాగే హాలివుడ్ టోకియోల గుండా సింగపూర్ చేరుకుంటారు...

గోవిందరావు: అంటే ప్రపంచ యాత్ర చేసి వస్తావన్నమాట!!! మీకేం మినిస్టరు గారి బావమరిదివి! ఒక్క దేశం ఏం కర్మ... ప్రభుత్వం ఖర్చు మీద మొత్తం ప్రపంచాన్నే పదిమార్లు చుట్ట రాగలవు! ఇక నీవు వెళ్లే మన వ్యవహారం సంగతి?

రంగా: నీ పర్మిట్ విషయమేగా? ఆ విషయం నాకు వదిలేశెయ్. మొన్నడిప్యూటీ శెక్రటరీతో దెప్పొచ్చానుగా!

గోవిందరావు: (వినయంగా) నమస్కారం!

రంగా: (మింగేసేటట్టు భాయనుచూసూ ... నమస్కారం.

గోవిందరావు: ఆలా కోరోమ్మా (రంగారావుతో) ఏ ఏ వరకూ చదివినదనే కాసేపట్లోనిగ్గు, పేరు భాయ! మూర్తి భాయ! [భాయా ఒదిగి దూరంగా పోపాలో కూర్చుంటుంది]

[రంగారావు కాపీ తాగుతూ, కిగంట భాయను చూస్తుంటాడు]

గోవిందరావు: పెదరావాడ్‌లో రామ్మోహన రావని వా ఆప్త మిత్రుడు ఉండేవాడు! కడపటి దినాలవరకూ. రేసుకోర్సులో ఉన్న ఆస్తినంతా తగలేసినదనివోయాడు! పోతూ పోతూ ఎలిలేని ఈ పిలను నా చేతులో వుంచి "నీ కూర్మత గోవిందం" అంటూ కన్నుల్లో నీరు పెట్టుకొన్నాడు!

రంగా: ప్రపంచం ఏం కర్మ! సారీ

గోవిందరావు: పైదరాబాద్ నుంచి ఇక్కడకు తీసుకుపోవాలని "నీవేదైనా వుద్యోగం ఇప్పిస్తావనే ఆశతో వుంది..." అందుకే నీకోసం ఎదురుచూస్తూ.....

రంగా: (సిగరెట్టు ముట్టిస్తూ) దానికేవుంది (భాయతో) నాతో పైదరాబాద్ వస్తావా అమ్మాయ్

గోవిందరా: (భాయ తో) నిన్నే... వెళ్లాలా...??

భాయ: (బొంగురు గొంతుకతో వదు బాబాయ్... (గోవిందరావు పురిమీదుగానే ఎదు బాబుగారూ...: అప్పటో నేనెక్కడికీ రాలేను

రంగా: ఎక్కడో ఉద్యోగంకాదు... నాదగ్గరే పైర్సనల్ సెక్రటరిగా పెట్టు

(మిగతా 4 వ పేజీలో)

మార్పు వస్తోంది

'ఓరేయ్'

'రేయ్'

'ఎక్కడ దత్తాత్రరా-'

'దసే యిక్కడెలా ఉంటాన్నా:'

'అబ్బ తొరగా బయటకు తగలడు—'

'ఏకోంప లంబకున్నాయిరా-

'ఇంతా రాస్తేల్ అరనిమిషం గదువు రాకుంటే బాత్‌రూమ్ తలుపు బద్దలుకొట్టి బయటకు కిడ్నాప్ కొస్తా:

'వద్దురా చూడలేవు - నీ వొళ్ళంతా:

'కలమేదీ:

'అదెందుకు:

'కథ రాయాలిరా:

'కథే అయితే ముందు గొంతు తడుపు!

'ఛా- యింకా పొద్దుగాల్నా:

'మరింతపొద్దు కథేమిటి బజ్జుతన్నిందా యింట్లో నీపుడు అరగబడిందా - కాదు పని ఒకటి ఒరిసి అయిందా - మనలో మాటరాత్రి డోసు ఎక్కువ పి కిలొచ్చిందా!

'ఒరేయ్

'రేయ్-

'అదేపి కాదురా!

'అబ్బ-హబ్బ-హహ్హా - యింత విన యము-యింత నిదానం - కన్న పేమికు రాలిలా అరమోడ్పు కన్నులతో రాలుగా యిచ్చిన జవాబు... జా... జా...

'వెధవాయ్-కన్నె పేమికురాలేమి టా- చచ్చు కవిమానం- ఓ ఆ పేమికుడనేనా అలిగానా...'

'సరే కన్నె పేమికుడా-సారీ-కు జా యిస్తాడేమిటా నీకు పేమ!

'ఏం-నాకు వయసు లేదా వలపు తలియదా!

'నా బాబో- అయితే అ అడి కథ నువ్వే రాసేయ్—'

'అడి కథేమిటీ:

'నిలో ఆనువుగా అడ కవిత్వం పొర్లు కొచ్చేస్తోంది పరీ ఎక్కాంపిలీ వయసు— వింపు-అడి మాట!

'ఎడియట్ యింతదాకా అడ సన్నా సీలా అసలు సంగతి వినకుండానే సాగదీ స్తున్నావ్ నన్నా అసేది నువ్వు: ఇదిగో కథ—ముదిగో కాగితం—కదిలేవో మక్కె

'రాజీవ'

లిరుగుతాయ్ - నోరు మూసుకొని నేను చెప్పేది రాయి

'నువ్వు చెప్పినట్లు రాసే- రేపు తెలుగు పాఠకులు-మక్కెలిరగ తన్నటం కాదు- కాస్తుంగారి యీ కిరాయి కొంప ధ్వంసం- బూడిద!'

'పోనీ- పస్టు విను నీకెలాగ్ నై అలా తరువాత కథలాగా రాయి'

'సిరిగస్సా!

'నో డౌట్—'

'అయితే ఒక్క సిటట—'అంటూ చందం పాస్కి పెన్ పొలోలాడు అంతలోనే సూర్య: అరే నేను పూలనిరా—పాస్క్- కారియర్ వగైరా వగైరా కార్లో పెట్టాను రా అద్దాం నువ్విరోజు గడప దాటి అడు పోయాడు

'ఒరేయ్-నీకు పెళ్ళయి ఎన్నాళ్ళ యిందీ? చందం ప్రశ్న.

'మూడేళ్ళు దాటాయి.

'మూడేళ్ళకే మోహాని అంటే మోహం

'ఇథి రాయి ఇకాయి తీరుద్ది' అంటూ మొత్తి దా!

'లేదు-

'మరేమిటి దౌర్భాగ్యత్త పని:

'ఏ దౌర్భాగ్యం?

"ఓహో-సౌభాగ్యమా- నీవుతి మంచి నలె ఉంది కాలపేనికి అని ఏద్విత- పేమ అని మిడుగుతానేమిటి - యింత దాకా-

'రా- నీవేదో నిజాయితీ రచయితవని నమ్మి వల్చాను నన్ను అర్థంచేసుకొని సహకరిస్తానుకున్నాను స్నేహితుడుగా నన్ను ప్రోత్సహించి రోడు నిలబడతా నమకున్నాను. కాని- కాని- యింత తక్కువ అందవా-

ఈ మాటలంయిందీ మార్యం మొత్తం జీవుంచుకుపోయింది గొంతు పీర పోయింది చందం తడబడాడు మార్యం అతని ప్రాణం చందం చీకటి అతుకుకు మార్యం స్నేహం విలుగు

'సూరి-నిన్ను నేనే తక్కువ అంచనా కడితే - యిక నాకు అంచనా అంటూ ఉంటుందటరా - సరి - నువ్వు చెప్పాలనుకున్నదంతా చెప్పేయ్ మంజుల— ఏమిటి ఎందుకు: మధ్యలో యీ పేమే మిటి: చెప్పు.....

'మంజులను నేను పేమిస్తున్నాను. ఆమెను శాశ్వతంగా వాదానికి చేసుకోవా లనుకుంటున్నాను:

చందం అవాక్కయాడు అతని కంఠ ముందు భూమి అంతా తిరుగుతున్నట్టయింది కొంచెం సేపటికి గొంతు పెకలించుకున్నాడు

'అసంభవం!

'కాదు సందేహమే!"

'మరి మోహాని!"

'ఆమె స్థానంలో మార్యం ఉండదు-

'ఒక పరలో రెండు కత్తు లిమడవ

'పరస్పరమైతే సవరు—

'నీ విశాల హృదయానికి జోహార్లు—మం జుల—మంజుల గురించి తెలుసా:'

'తలుసు: నేను ఆమెకు పరిచయం అ నాటి వరకూ ఆమె పరిచయ విప్పుకో వలంగాలు ...

'బాలు-అన్ని తలిసి.

'ఒరే చిట్టబాన్నా—'

'ఏం కన్న అంది-'

'ఒక్క మాటడగవా:

'పడుగు-'

'ఏం లేదు-ఏడాది క్రితంవరకూ పట్టణ కట్టి సుఖం కొనుక్కున్న దిబ్బన్న మీ గాళ్ళతో మంజులకన్నే పిల్లనీ-పతివ్రతఅన కుని-పెళ్ళారంటావా:

'అలా ఎందుకు: నీతిలేనిది కనుకనే'

'ఆమెనలా వదిలుందీ పతనం చేయడ నికి అడురాని అవినీతి. ప్రేమించి పెరడికి నీతిగా బతికించుకోడానికి గంజాలోని అ నీతి దర్శించడం అవసరం మంటావా: ఆ నీతి అనేది స్త్రీకి, పురుషుడికి ఒకటే అయితే మనలో నీతివంతు లెందరంటావ్? బాటు జీవితానికి ఒకనీతి-పబ్లిక్ బతుక్కి ఒక నీతి...

'ఒరేయ్- కథలు చెప్పకురా! మధ్య లోనే అడుగుతున్నాడు చందం

'కథ కాదురా అంటూంటే-నీబతకా- నీమిదోట్టు!

'అయితే మంజులని...'

'ఆ మంజుల హృదయాన్ని అర్థంచేసు కున్నాను ఆమె రూపాన్ని ఆరాధిస్తు

(మిగతా రేవ పేజీలో)

శాహాజీ మహారాజు ఆంధ్ర సారస్వతానికొసర్చిన సేవ

"ప్రాణాలే రాజులు రాజ్యములో గెలుగవే గర్వోన్నతం కూడదరి వారేరీ సిరి మూటగట్టుకొని పోవంజాలిరే: తూమిపై పేరైనం గలదే..." అని పోతన బలి దశకవ చేత పలికించారు రాజులెవ్వరూ సిరి మూటగట్టుకొని పోకపోయినా ఆ రోజులో కొందరు ఆ సిరి తరతరాలుగా అనుభవించినవి వనకిచి పోయారు ఆ సిరి చంచలమైన ధనం కాదు అదిసాహిత్య సంపద భావి మన మధ్య జీవించి ఉన్నంతవరకు ఆ రాజులకు తూమిపైన పేరు లేకపోలేదు కాందాదేవికి కరుణా పాత్రులై ఆ తల్లిని సేవించిన రాజులు చిరంజీవులు అటువంటి రోజులో శాహాజీ మహారాజొకడు నాయకరాజు అంతరించిన తర్వాత తంజావూరు సింహాసనాన్ని అధిష్ఠించిన మహారాష్ట్ర రాజులో శాహాజీ అత్యున్నత స్థానాన్ని పొంది రాజ్యలక్ష్మిని పాతిక సంవత్సరాలనుభవించి సాహిత్య లక్ష్మినుపాసించి నలభయేండ్ల ఎయసు తోనే నూరేండ్ల నిండుకున్న మహామహుడు

ఆంధ్రభాషలో సాహిత్య యిగాలను విభజిస్తూ కొందరు విమర్శకులు నాయక రాజుల తర్వాత కాలాన్ని క్షీణయుగ మన్నారు మహారాష్ట్రులు తంజావూరును పాలించారు వారు ఆంధ్ర సాహిత్య సేవ చేశారు అనే మాటనుకూడా మరికొందరు ఉద్ఘాటించలేదు ఈ మహారాష్ట్ర రాజుల భాషా సేవనుగూర్చి ఇటీవల వెలువడిన సాహిత్య విమర్శ గ్రంథాలు బాలాసరస్వతి ఎమియు చెప్పకపోవడం చింతించ్యం మొత్తం మీద తెలుగు సాహిత్యానికి సేవచేసిన మహారాష్ట్ర కవులను వారిని బాలాసరస్వతి మరిచిపోగలం. దీనికి కారణం వారి వ్రత భాషీనత మాత్రం కాదు

మన ప్రాచీన సాహిత్యాన్ని పరిశీలిస్తే సంస్కృత పురాణానువాదాలు ఒక కాలంలో. కావ్యానువాదాలు మరొక కాలంలో. స్వతంత్ర ప్రబంధాల వేరొక కాలంలో వెలువడినట్టు స్పష్టమౌతుంది. కాని స్వతంత్ర నాటకాలు కాని యథాతథ మన నాటకానువాదాలు కాని 16 వ శతాబ్ది మధ్యకాలం వరకు వెలువడలేదు 17 వ శతాబ్ది అరంభంతో ఆంధ్రగానాలు ఉద్భవించాయి 17 18 శతాబ్దులు పాత మిశ్రంగా యక్షగాన నాటక యుగాలని చెప్పవచ్చు అంతమాత్రం చేత వీటి ప్రాధాన్య వెలువడలేదని అర్థంకాదు జానపదాలమీద అనినమాటయితే కిందుకూడా ఉదాహరిస్తాను ఆరంభవ్రమ యక్షగానం శాహాజీకాలం నాటకి సర్వాంగ సుందరంగా రూపొందింది శాహాజీ కాలంలో నాటకాంతాలబటు వేదాంత సంగీత, నాట్య, నృత్య శాస్త్ర

జె. వి. సుబ్బారావు

గ్రంథాలు కూడా వెలువడాయి తెలుగుతో బాటు సంస్కృతం, తమిళం మహారాష్ట్ర భాషలోకూడా సాహిత్యం తామర తంపరగా వెలసింది శాహాజీ ఆస్థానంలో నలభై అయిదుగురు కవులు పండితులు ఉండే వారు శాహాజీ రాజే కాక పండితుడు కవి కూడా సంస్కృతంలోని రచనలకంటే ఈ రాజుకవి తెలుగులో వెలయించిన గ్రంథ సముదాయం సంస్కృతంలోనికా గుర్తు లోనూ గరిష్ఠమనదే ఈతడు పోషించిన కవులను అనే వాసిన గంథాలను గమనిస్తే ఈ రాజు కవి కేవలం సాహిత్య పోషణకే అన్కుంటినట్టు మనముహించగలం

ఈ యక్షగాన నాటకాలో గేయ నాట కాలు, నృత్య నాటకాలు అని రెండు విభాగాలున్నట్టు డాక్టరు వి రామవన్‌గారు అభిప్రాయపడారు నృత్యనాటకాలు తిరిగి భాగవత మేళనాటకాలు కేళి కృతులు సర్వ సాధారణంగా పౌరాణికమనవి దేవాలయములందు, రాజభవనాలోను జరిపేవారు కంగా వీటిని ఆకాలంలో ప్రదర్శించారు ఈ నాటకాలు ప్రధానికంగా సాహిత్య పరంగా, పరికంగా సంగీత పరంగా ఉత్తమత్వాన్ని పొందినవి ఒక కొరవంజి నాటకాలు కేవలం వినోదం కొరకు వ్రాయబడినవి ఈ కొరవంజి నాటకాల్లో నాయిక రాణిగారిని ప్రేమించడమో, లేక ఆమెలో నీ నేన ఈశ్వరుణ్ణో విసువునో వరం చదివంటలో శృంగార కథ మాత్రమే ఇతివృత్తంగా ఉంటుంది సాహిత్య పరంగా అంతగొప్పవి కావు- ఈ కొరవంజి నాటకాలు తమిళ సాహిత్యంలో పనిస్థ విహంటాయి

ఇకపోతే నృత్యశాస్త్రానికు చెందిన ప్రబంధములు అన్న పేరుతో ఒక యక్షగాన నాటకాలు కూడా కన్నడి తమిళంలో సంగీత ప్రధాన రచనలను భరతన ప్రధానమైన రచనలను ప్రబంధాలు అని పిలుస్తారు- అని డాక్టరు రామవన్‌గారి అభిప్రాయం ఈ యక్షగాన నాటకాలలో శాహాజీకి అద్భుతమైన అభినివేశము ప్రవేశము ఉన్నాయి ఆయన పంచభాషా పండితుడు సంస్కృతము తెలుగు, మహారాష్ట్ర తమిళ కన్నడ భాషలో ఆయిన పాండిత్యముండడము ఈ అన్ని భాషలను కలిపి వాసిన నాటకాలు లేకపోలేదు ప్రతి రచనలోను అద్భుతమైన శైలి నైపుణ్యం మనకు గోచరిస్తుంది

శాహాజీ తనుగున ఇరవై రెండు నాటకాలను రచించాడు వీటిలో నాల్గింటిని ప్రబంధాని పేర్కొన్నాడు ఇవిగాక సంగీత గంథాలు. పదాలు కృతులు వేదాంత గ్రంథాలు కూడా ఉన్నవి. వాటిలో కొన్ని టిని గూర్చి ముచ్చటించుకొందాం.

[ప్రబంధాలని శాహాజీ పిలిచిన వాటిలో విష్ణువలకి సేవా ప్రబంధము శంకరపలకి సేవా ప్రబంధము ముఖ్యమనవి ఈశంకర పలకి సేవా ప్రబంధాన్ని ఈనాటికి కార్తిక మాసంలో తిరువారూరులోని త్యాగేశుని ఆలయంలో గానం చేయడం కద్దు ఈరెండు ప్రబంధాలో సంగీతసాహిత్యాలోనుకథలోను ప్రౌఢపోకడలకనిపిస్తాయి ఈరెండితో బాటు మరో నాలుగు నాటకాలు మాత్రమే ఈనాడు ముదిరింపబడ్డాయి మిగిలినవన్నీ అమ్ముడి అలే శంకరపలకి సేవా ప్రబంధలోని

(మిగతా రేవ పేజీలో

మానవుని తీర్చిదిద్దిన ముద్రణా చరిత్ర

సుమారుగా 700 సంవత్సరాల కిందటి మాట సరిగ్గా చెప్పాలంటే 1274వ సంవత్సరంనాటిమాట ఆరోజులోఅందరూ వ్రాసిన ఒక బిబిల్ ఉదీదు: లండన్ బిబ్లి పాంతంలోనిరెండంతస్తులభవనం ఖరీదు సమానంగా ఉండేది ఇప్పుడు అదేబైబిలు అతి స్వల్పమైన ఖరీదుకు అందరిచేతుందు బాటులో ఉన్నది ఆపాటి ఖరీదుకూడా భరించలేని వారికి, అగ్రంథం. ఉచితంగా లభిస్తున్నదికూడా

ఒక బైబిల్ ఖరీదు పతి అంత హెచ్చుగా ఉండేందుకు కారణమేమిటి?

అప్పటికాలం అచ్చుయంత్రం లేదు ముఖ్యమైన గ్రంథాలను వ్రాయవలసిందు వ్రాస్తూ ఉండేవారు ఈ వ్రాతప్రతులుఖరీదు కలిగిన వర్గాలవారికితప్ప సామాన్యులకు అందుబాటులో ఉండేదికాదు

మానవుడు కనిపెట్టిన అద్భుతాలలో

సి హెచ్. దేవానందరావు

గ్రంథాలయ శాఖ మంత్రి

కల్లా అత్యద్భుతమైనది ముద్రణా అచ్చు యంత్రం వచ్చినతర్వాత విజ్ఞానశాస్త్రపి ఎంతగా అభివృద్ధిచెందిందో మానవోదయకాలం నుండీ అప్పటిదాకా జ్ఞానవికాసానికి అనేకచేల రెట్టు అధికంగా వ్యాప్తిచెందింది

ఎక్కడో, ఎవరో మహాపేధావి నదీదు చేసిన జ్ఞానపీఠికను ఇక్కడుండే మనం అస్వాదించగలుగుతున్నాం ఎక్కడో జరిగిన విషయ సంఘటనను పత్రికలు మనదాకా తీసుకొస్తున్నాయి లక్షలమంది కోటిమంది బాలలు పతి రోజూ విద్యాభ్యాసం చేయడానికి పుస్తకాలే ఆధారం. ఒక నూతనాంశాన్ని పదిమందికి తెలియచేయడానికి, కరపత్రం ఉపయోగపడుతుంది వీటన్నిటికి మన నాటి ఒక కిలకం, ముద్రణా యంత్రం,

మనకు తెలిసినంతలో. అచ్చయిన మొదటి గ్రంథం "వజ్రసూత్ర" ఇది చైనీయుల సత్యగ్రంథం. క్రీస్తుశకం 868వ సంవత్సరంలో మల్బరీ పట్టమీది కొయ్య అచ్చులతో దీన్ని అచ్చువేశారు అక్షరాలు కొయ్యపలకమీద అ సమస్తంగా చెక్కి, దానికిసరిగిలిపామి ఆ పలకను మల్బరీ పట్టమీద అనించి గట్టిగా నొక్కేశారు. అల్లాగ. పుటలు తయారయ్యాయి వాటి నన్నింటినీచేర్చి ఒక గ్రంథంగా రూపొందించేశారు.

11వ శతాబ్ది మధ్యభాగంలో తగురు మట్టిమీద అక్షరాలనుచెక్కి ఎండించి కాల్చి, వాటిని వరుసగా పదాలుకింద కూర్చి, వాటిమీద నలరంగుపామి వస్త్రాల మీద అచ్చువేసేవారు పేరని "వస్త్రగ్రంథం

(మిగతా రేవ పేజీలో)



ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

మద్రాసు, బెజవాడ, ఆంధ్రప్రదేశ్, కేరళ స్టేట్స్ ఏజెంటు
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
మద్రాసు - కోయంబత్తూరు - పింగుళూరు - సికింద్రాబాద్ - పర్నాకులం.

"బరకగా ఉండే పాత కాలపు పళ్ల పొడులు మీ చిగుళ్లకు పళ్లకు చెరుపు చేస్తాయి..."



కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడుకోండి. చెడు శ్వాసను అరికట్టండి!

కాల్గేట్ టూత్ పౌడరుతో అధునాతన దంత సంరక్షణ పొందండి—దాని చల్లని ఉల్లాసకరమైన రుచిని మీరు ఎంతో మెచ్చుకుంటారు! మీ కుటుంబం కోసం ఈ నాడే ఒక డబ్బా కొనండి!

శాహాజీ మహారాజు ఆంధ్ర సారస్వతానికి సల్పిన సేవ

(శివ పేజీ తరువాయి)

కథ కుదురుగా ఇది:

పార్వతీ పరమేశ్వరులకు ఒకప్పుడు వియోగం సంభవించింది. పరమేశ్వరుడి వియోగాన్ని భరించలేక పార్వతి తిరిగి తలను వెదుకుతుంది. మహేశ్వరుణ్ని పిలుచుకొని రమ్మని దేవతలు ఈశుడి దగ్గరకు వెళారు. అనుయాయిలో ఆయన నిండు కొలువు ఉండిడం చూచి ఎవరి ద్వారా తమ విన్నపాన్ని శివుని కెరిగించడమా అని అలోచించి చివరకు గంగద్వారా తెలియ పరచారు. కాని పార్వతికి గంగ నవతళావడం జేతఆమెకది చెప్ప గూడదనుకున్నారు. తరువాత మృగముతో ఆ విషయం చెప్పదలచుకొని, మరల వివేకహీనమైనమృగం పొట్టకి తగదని భావించారు. ఇక శంకరుడి అభిరుచిమైన సర్వాన్ని కోరదలచి ఋషులు కొలనే సర్వం తగదనుకున్నారు. చివరకు చంద్రుని వేడుకొనదలచారు. వాలాహాలం తోబుట్టువు అయిన వ్యక్తి విషయాలాటి వ్యక్తి కొలాడు. కాని మంచివాడు. కాదని నిశ్చయించుకుని అవయత్న నుంచి విరమించుకొని తుదకు వారే ఈశ్వరుడి దెంతకు వెళ్ళి పార్వతి సందేశాన్ని విన్నవించుకొంటారు. మీదటవేళుడు పల్లకి నధిరోహించి పార్వతి పద్ధతుపెళ్ళారు. కథ ఇంత మాత్రమే దీనికి మూలం. తమిళ మందాలో గోదరిసుందరి ఇటువంటిదే విష్ణువల్లకి సేవా ప్రబంధం కూడా ఏలిలో సుకవి వశకన తుకవి నిరాకరణ చక్కని వర్ణనలు గోదరిసాయి పాత్రలను తిర్చిదిద్ది పాత్రకుల ముందు పాత్రోచితంగా వేషగాలు కవి శాహాజీ ఈ శతకప్రపల్లకి సేవా ప్రబంధ లో ఇరవైరెండు దరువులున్నాయి. మృదు మధురమైన శైలిలో నడచిన ఉత్పలమాలలు చంపకమాలలు ఉన్నాయి. గీతాలు అంత్యప్రాస, స్వరాక్షర, చిత్ర కవిత గమక రామణీయకాలతో నిండి విరసొంపై ఉంటవి అచ్చ తెలుగులో సీస పద్యంలో నిండిన శివుని తత్వాకారాన్ని కన్నులారా చూచి ఆనందిస్తాం

పూవు వింటి వజీరు బూతపేరిటి ఖుక్కు
వొంపు కొన్నెల మొక్కు కడిలు అడలు
ఖుర్వ పేరిటి దని ఖర్వంపు నెలమిని
సురంగాలి రెలిశాని చూపు ఉంపు
తాలి వేలుపులు లుపుంనెలగొనుటెల్వ్వ
విడనిలు పెనుచిల్వ విన్నువేను
పడిమొగంబుల జానిఖడిలిచు నెరలావు
నెరుపు దొర జావు నిలు మీలు
సొరి పమాయిచ శోభిల్లు చక్కనయ్య
కరిమఖుల నిక్కయ్య బాలుచుగమలజీయ్య
సురల నిదలు కడకంటి చూడ్కి చేత
బడుత నెలబాలు మమునెప్పు తోచుగాత

పాండిత్య శైలిలో కుద్ద సాంప్రదాయికంగా ప్రాసిన వర్ణనకిది ఉదాహరణం

తొండేండస్వామి వారల ప్రభావమే కారణమని చెప్పవచ్చును

ఇవిగాక సంస్కృతంలో యీ రాజకవి వ్రాసిన గ్రంథాలలో శబరత్న సమన్వయ కోశము శబ్దార్థ సంగ్రహము అన్న నిఘంటువులు, చంద్రశేఖర విలాసమనే నాటకం పరిస్థితమైనవి ఇక తమిళంలో కొరవంజి నాటకాలను, వేదాంత గ్రంథాలను వ్రాశాడు

ఈ రాజకవికి తెనుగు భాష తెనుగు ఛందస్సుపైన ఉన్న మమకారం ఇంతింత అనిచెప్పలేనిది మహారాష్ట్ర భాషలో కవనం చేయ, నాటకాలు రాయ తెలుగు లిపిని ఉపయోగించు కొనడమేకాక తెలుగు ఛందస్సును కూడ స్వీకరించాడు మన సీస పద్యానికి అపిరు. బాగులేదని కాలోలు దానికి కనకపద్యమని పేరుపెటి మహారాష్ట్ర భాషలో ఉపయోగించుకొన్నాడు ఈ కవి కనకపద్యంలో కానించిన చందోపాలంబనం విందాం:

వినపోదర తుజా వినవిధీ మనీజన్మ
వినయ కరుని మం బనపోషి
విష దంష్ట్ర రావాతో పరి తుజాగజి
వివ కంత మిత మిజ వివలాశి
కువలయ ధారమీ కువలయా హాదతు
ఖుత్పత్తి స్వాది కా కోవ కర్త
తోవకరమణ ఉని దోషకరతుజ
శ్రీవ వదవిలే ద్వేష కర్త

గురుదార సేవనే గురుపావర్తి... ఈలా ప్రాసాడు ...చంద్రుడు విషసోదరుడు విషనిధిలోనే జన్మించాడు విషగళునిమిత్రుడు ఈలాంటి వాడికి మంచి గుణాలెలావస్తాయి. గురుదారను పొంది గురుపాపాన్ని చేశాడు. తోవకరుడు కాక దోవకరదయ్యాడు అని ఈ పద్యంలోని భావం

శాహాజి ఆస్థాన [illegible] నిష్ణాతులు లేక నలభై అయిదు [illegible] పండితులు కవులు ఉన్నారు [illegible] అప్పదేవ దీక్షితులు, భాస్కర దీక్షితుల ఈశ్వరశాస్త్రి, శ్రీధర వేంకటేశులు, కృష్ణానందకవి మున్నగువారు ప్రముఖులు. పిరు ప్రాసిన గ్రంథాలలో ఉగాది మజి దీపిక పరిభాషా వృత్తి వ్యాఖ్యానము. శబ్దభేద నిరూపణము మొదలైన వ్యాకరణ శాస్త్రాలు భక్తివర్ధన స్తవము ఉపదేశ దశకము. నామామృత రసాయనము మొదలైన వేదాంత గ్రంథాలు ముఖ్యమైనవి

తెనుగున శాహారాజ విలాసము, సరస్వతీ కళ్యాణము. ఆంధ్ర వ్యాకరణము అను గ్రంథాలను వ్రాసి ఆంధ్ర పాణిని అన్న బిరుదు పొంది శాహాజీ చేత తన కాభిషేకం జేయించుకొన్న శేషాచలకవి రామమోహన కారవంజి, శాహేంద్ర చరితము మున్నగు నాటకాలు వ్రాసిన గిరిరాజకవి అభినయ దర్పణము రుక్మాంగద చరితములను వ్రాసిన వేంకటగిరి కవి సుధ తాత్పర్యాలు కావ్యాన్ని వ్రాసిన సృహారికవి, వ్యాస, అత్యర్థ నిర్ణయమను వేదాంత గ్రంథాన్ని వ్రాసిన వీణ అయ్యన్న దీక్షితులు ఈ ఆస్థానంలోని వారే శ్రీధర వేంకటేశకవి శాహారాజును గూర్చి

ప్రగల్భ సౌరభ్య దురంధరాభి
మరంద మాధుర్య మనోహరాభి
అమూపయస్ వాగ్భి రముం కవీంద్రా
ప్రసూన మాలాభి రివోజ్జ్వలాభి
ప్రజ్ఞాగగణ్య ప్రభృతప్రబద్ధ ప్రగల్భ
లాత్పర్య వివేచనాదీన్
పరిసంజయంతి స్వవచోనిగుంఫనాన్
పభోరభిజ్ఞస్య బుధా స్సమీపే" అని

చెప్పడంలో శాహాజీ మహారాజు గొప్పదనం మనకు గోచరిస్తుంది. నేడు మనకు లభ్యమవుతున్న తెలుగు కావ్యాలు - కుమార శంభవము ద్విపద భారతము; రంగనాథ రామాయణము పీఠి అళిపత్తి పనులను నీకరించడమేకాక ఉపపాండవీయాది పద్యకావ్యాలు కొన్ని సంస్కృతి పద్య గద్యాలకు బ్యాఖ్యానాలు టీకలు వ్రాయించి అభివృద్ధిని శాహా సేవచేసి, అలిసిన తెలుగుదనపు బిరుదుపొందిన శాహాజీ అమరుడు, తెలుగు వజలకు చిరస్మరణీయుడు

(ఆకాశవాణి విజయవాడ సౌజన్యంతో)

35సం॥ అనుభవం
నరి బీజము బుడ్డలు బీజకుబ్లు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
లేపరులకు:
కే అండ్ కే ఆసుపత్రి
గౌలిగూడ సంపు బస్ డిపో వద్దుగల,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆంధ్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
గర్భ పోషణకు సుఖ ప్రసవమునకు
గర్భ రక్షిక
వేళికకు మలబద్ధకమునకు
మాదీఫల రసాయనం
ప్రసవానంతరం బలమునకు జీర్ణవృద్ధికి
సౌభాగ్య శొంఠి
60 సంవత్సరములకు పైగా ప్రసిద్ధి నొందిన ఔషధములు
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
వరంగల్-14
ఏజెంటు:
సీతారామ జనరల్ స్టోర్స్ (ఎజన్సీస్)
విజయవాడ

నీలగిరీస్
లాసా
సూపర్ బ్లెండ్ డస్ట్ టీ
పరిమళానికీ, రుచికి
మీకు మీ కుటుంబానికి
అధిక రకపుల టీని యిస్తుంది
డీలర్లందరి వద్ద
50, 100, 250, 500 గ్రాముల
ప్యాక్స్‌లో లభిస్తుంది
నీలగిరి టీ ఎంపోరియం
మోజంజాహీమార్కెట్, హైదరాబాద్

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్
ఇండియా లిమిటెడ్, సికిందరాబాద్

సాధారణ ప్రజలకు హెచ్చరిక

మా ప్రఖ్యాతి గాంచిన ఏ.సి.సి బ్రాండ్ క్రింద అపేక్షమంది అనధికార డీలర్లు సిమెంట్ అమ్మకం చేస్తున్నట్లు తెలియవచ్చింది. అంతనగరాలలోని మా రిజిష్టరయిన స్టాకిస్టులు మాత్రమే ఏ.సి.సి బ్రాండ్ సిమెంటును అమ్మగలరని గమనించగలరు. మా స్టాకిస్టులందరకూ తమ షాపు/గోడౌనులో ప్రదర్శనకు డిలర్ల అమ్మకం రేటుకూడా వసుపురంగుకార్డులు యిచ్చియున్నాము. సాధారణ ప్రజలు తమకు కావలసిన ఏ.సి.సి సిమెంటును దిగువ తెల్పిన స్టాకిస్టుల నుండి మాత్రమే కొనగలరని కోరుచున్నాము.

హైదరాబాద్

(1) మెసర్స్: అబ్దుల్ సత్తార్ అబ్దుల్‌గని, (2) శ్రీసోను రాములు. (3) చంపాలాల్ బ్యాన్స్ అండ్ కంపెనీ, (4) జానీమియా అండ్ కంపెనీ. (5) ఐహెచ్ స్టీల్ (బేదర్స్) (6) టి. శేషగిరిరావు అండ్ సన్స్, (7) సిమెంట్ ట్రేడింగ్ ఏజన్సీ, (8) ఛాటల్‌దాస్ మానిక్‌దాస్ అండ్ బ్రదర్స్, (9) శ్రీ బి మండేశ్వరరావు (10) లక్ష్మీ ఏజన్సీస్, (11) శ్రీ గౌరీశంకర్ బెనిలాల (12) ఎస్ ఎ. నవాబ్ అండ్ కంపెనీ (13) డి జనార్దన్ అండ్ కంపెనీ, (14) బి పి దేవర (15) లాల్‌చంద్ ఓజా అండ్ మిట్టా నారస్, (16) శ్రీ పోలీ శ్రీనివాస్, నరూర్‌నగర్, (17) శ్రీనివాస ఎంటర్ ప్రైజస్: లింగంపల్లి.

సికిందరాబాద్

(1) మెసర్స్: భారత బిల్డర్స్‌పబ్లిక్, (2) ఇవి రాజయ్యఅండ్ ఎస్: స్వామిదాస్, (3) కె భూమయ్యఅండ్ పద్మయ్య, (4) బి ఆర్. లక్ష్మయ్య. (5) దా॥శేష రాములు అండ్ సన్స్, (6) బి శేషగిరిరావు అండ్ సన్స్, (7) సిమెంట్ ట్రేడింగ్ ఏజెన్సీ (8) సి టి. పార్టిబ్‌లిమిటెడ్, (9) శ్రీ బి మురిడేశ్వరరావు.

శుభవార్త!

స్త్రీలు పురుషులు వృద్ధులు శరీరములో ఏ భాగమందైనా ఎన్నాళ్ళ నుండి బాధపడుతున్నా అస్థి మొదలిన్యాధుల చికిత్సకు వాడి ప్రవీణులు డాక్టర్ ఎస్ ఎస్ రావు లేక పి ఎస్ రావుగారమ సంప్రదించండి

సంప్రదించుటకు కొన్ని ముఖ్యవ్యాధులు: కడుపునొప్పి, తేంపొప్పి, చక్కెరవ్యాధి, ఉబ్బసం, మూర్ఛలు, రక్త పసారం ఎక్కువ తక్కువ, కొమ్ములు, చర్మవ్యాధులు మొలలు, నరాలలో బలహీనత, మేహవ్యాధులు, స్త్రీ ఋతువ్యాధులు. పిల్లలులేనివారు, లావుపాటివారు, సన్నగా వున్నవారు, అన్ని రకాల బలహీనతలు. సంప్రదించవచ్చును.

ఈ దిగువ సెంటర్లలో పర్యటన కార్యక్రమము జరుగును.

20వ తేదీ సూర్యాపేట-మ॥దాన్ కేర్ (లాడ్జి)
21వ " కొత్తగూడెం-రామారావన్ (లాడ్జి)
22వ " ఖమ్మం-శివమహల్ లాడ్జ్
23వ " వరంగల్-హోటల్ వటరాజ్
24వ " కరీమ్‌నగర్-వసాన్ లాడ్జ్
25వ " నిర్మల్-అదర్శ మెడికల్ హాల్ అండ్ శాంతి విజాక్షత్ర
26వ " నిజామాబాద్-తాజ్‌మహల్ లాడ్జ్ (రైల్వేస్టేషన్ వద్ద)
27వ " సిద్దిపేట-గ్రాండ్ హోటల్ (బస్‌స్టాండు ఎదుట)
28వ " మెదక్-మైసూరు లాడ్జి
8-11-72 జగిత్యాల-సర్దారు సత్రము
పరీక్ష ఫీజు రూ. 2/- మాత్రము అర్హు ప్రత్యేకము

సంప్రదించు కాలము:- ఉ॥ 7-00 నుండి సా॥ 5-00 గంటల వరకు

ఆఫీసు అడ్రసు
బాంచి ఫిజీషియన్, నాడీప్రవీణ
డా॥ సి ఎస్. రావు ఎమ్.డి హెచ్ డా॥ ఎస్.ఎస్. రావు ఎమ్ డి హెచ్

రావూస్ ప్రొడక్ట్సు
6-2-961, కైరతాబాద్,
హైదరాబాద్-4

సి/బి 29 సి క్యాంప్: బాంచి కర్నూల్

ముద్రణా చరిత్ర

(శివ పేజీ తరువాయి)

ప్రెస్ అనవచ్చునేమో. ముద్రణ పూర్తయిన తరువాత ఈ అక్షరాలను విడివిడిగా తీసివేయటం అవసరమైనప్పుడు, యీ అక్షరాలతోనే కొత్తసదాలను సమకూర్చి, కూర్చిన గ్రంథాన్ని అచ్చు వేశారు అంటే గ్రంథంలోలాగా కొయ్యపలకలమీద అసమగ్రంగా, అక్షరాలవో, కొమ్ములవో, చక్కపట్టిన అవసరం లేదన్నమాట.

ఆ భువి కి ముద్రణాయగానికి పితామహుడు, గూటెన్‌బర్గ్. అతని పూర్తిపేరు జోహాన్‌గెన్ విస్ట్ అతని కుటుంబం వారంతా "గూటెన్‌బర్గ్" అన్న పేరుతో అతన్ని పిలిచేవారు 5 సంవత్సరాల పాటు మాతృదేశం అతను స్కూలుకు వెళ్ళాడు తరువాత నాణేలు తయారుచేసే మింట్‌లో చేరాడు. అక్కడే అతని తండ్రికూడా పనిచేసేవాడు. నాణేం తయారీనిచూసిన తరువాతనే గూటెన్‌బర్గ్‌కు, పుస్తకాలను అచ్చువేసే యంత్రాన్ని తయారుచేయాలన్న ఆలోచన కలిగింది అంతకుముందు దాకా, కొయ్యపలకలమీద్కి, మొత్తం పేజీని ఒకేసారి అచ్చువేసే విధానమే దీనికి అసలే ఉండేది ఇంతకన్నా, లోహంతో అక్షరాలను విడివిడిగా తయారుచేసి ఆ అక్షరాలతో కొత్తపదాలను సృష్టించుకో వచ్చునని గూటెన్‌బర్గ్‌కు తోచింది రకరకాల లోహాలనుకలిపి, అక్షరాలను పోతపోసి, చెక్కి, పరిశీలనలు జరపాడతను, ఈ ప్రయోగాలతోనే అతని డబ్బు కాలమూ గతించిపోయింది.

ఇవి చాలవన్నట్లుగా "మెయింజ్"నుండి అతన్ని తొలగించారు జర్మనీ కార్మికులు ఒక సంఘంగా ఏర్పడి. కులీన వర్గాలవారు అన్యాయాలకు వ్యతిరేకంగా ఎదురు తిరిగారు అన్ని సంక్షోభాలలో ఉండికూడా అతను ఏదోవిధంగా మొదటి అచ్చుయంత్రాన్ని తయారుచేశారు ఈ యంత్రంమీద తయారైన తొలిపుస్తకం స్కూలు పిల్లలకు ఉపయోగపడే లాటిన్ గ్రామర్ అ తరువాత, "పస"అనే వాడిదగర కొంత డబ్బు అప్పుతీసుకున్నాడు ఆ డబ్బుతో బైబిలును అచ్చువేయడం ప్రారంభించాడు. కాని వస్తుకు ఓర్పు పూర్తిగా నశించింది గూటెన్‌బర్గుమీద దావా వేశాడు అతన్ని పొపులోనించి గెంటివేశాడు. అతనితో పనిచేస్తున్నవారి పీకలమీదకూర్చుని బైబిల్ ముద్రణ త్వరగాముగించమని,నసిపెట్టాడు 1455వసంవత్సరంలో గూటెన్‌బర్గ్ బైబిల్ వెలికి వచ్చింది. ఇది చాలా కీర్తిని సంపాదించుకొన్న గ్రంథం యూరప్ ఖండంలో యీగ్రంథాలను విరివిగా కొన్నారు. ఇప్పటికీ, కొన్ని నుపవిద్య గ్రంథాలయాలలోమాత్రం,పదర్శనశాలలోమాగూటెన్‌బర్గుబిబిల్ గ్రంథాలున్నాయి.

ఈ అచ్చుయంత్రం-జర్మనీలోనే ఉండిపోలేదు. యూరప్ ఖండం అంతటా విస్తరించింది 1465వ సంవత్సరంలో రోమ్ నగరంలో ఒక ముద్రణాయంత్రం వెలసింది. 1470వ సంవత్సరంలో ఫ్రాన్సులోని సోర్‌బోనె విశ్వవిద్యాలయ అధికారులు ఒక అచ్చుయంత్రాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. అదే సంవత్సరం హాలెండులో అచ్చువేసిన పుస్తకాలు అమ్మకాలకు దొరికాయి

16వ శతాబ్దంలో మతాధికారులు,పాలకవర్గాలు యీ ముద్రణ పరిశ్రమనుచూసి, బాలాభియపడారు. పుస్తకాలు ప్రతివారికి అందుబాటులో ఉండడంవలన జ్ఞానం తాలివైనవారుగా తయారవుతారనీ ప్రజలు తెలివైన వారయితే, తమ అధికారానికి లొంగి ఉండరని వారు భయపడారు. రకరకాల నియమాలను నిర్బంధాలను పెట్టి, ఎక్కువ పుస్తకాలుఅచ్చుకాకుండాచేశారు సుమారుగా 200 సంవత్సరాలపాటు యీ నిర్బంధాలు కొనసాగాయి అయితే అన్ని కాటాలు. అందరిని అణచిపెట్ట ఉండడం ఎవరికి సాధ్యంకాదుగదా

మన మాతృభాషతో గ్రంథ ప్రచురణ 18వ శతాబ్ది పూర్వభాగంలో ప్రారంభమైంది జర్మనీకి చెందిన ప్రజ్ఞాలోని మాగ్డిబర్గు రాష్ట్రమందల "హాలి" అనే గ్రామంలో మొదట తెలుగుపుస్తకం అచ్చయింది అచ్చువేసినవారు "రెవరెండ్ బెంజిమన్ షుల్జ్"అన్నమత ప్రచారకుడు అది "నూరు జ్ఞాన వచనాల బెండు పుస్తకం" అదే సంవత్సరం ఆ దారగారే "మోక్షానికి కొంచుపొయ్యేదోవ" అన్న పుస్తకాన్ని 174"లో "బుద్ధిగలిగిన నూరు జ్ఞాన వచనాలయొక్క చిన్న పుస్తకం" అనేదాన్ని ప్రచురించారు

1 1806లో తెలుగుబైబిల్ చెన్నపట్టణం నుండి. 2 1812లో న్యూటెస్టమెంట్ 3 1814లో డాక్టర్ క్యారి దొరగారి తెనుగు వ్యాకరణం. 4 1816లో ఏ డిక్షనరీ తెలుగు వ్యాకరణం,5 1818లో కొత్తనిఘంటువులు తలింగ. 6. 1816లో విలియం బ్రౌన్ నిఘంటువు 7 1819లో విక్రమార్కుని కథలు. 8. 1821లో ఉదిన కాంబెల్, తెలుగు నిఘంటువు 9 1829లో వేమన పద్యాలు, 10 1834లో పంచతంత్ర కథలు, 11 1835లో క్రీస్తు మతబోధిని, 12. 1840లో మహాయిస్తుర, 13 1840లో శుకసప్తతి కథలు 14 1841లో నలచరిత్ర. 15 1841లో విజయవిలాస చదవం...

ఇలాంటి పుస్తకాలు పద్య చదవ గద్య గ్రంథాలు ఆ కాలాన్ని రెండవభాగంలో అచ్చయ్యాయి

1806వ సంవత్సరంలోనే తెలుగులో ముద్రణ ప్రారంభమయినప్పటికి, 1880 దాకా, ఈ పరిశ్రమ, బాగా ప్రచారంలోకి రాలేదు 1880వ సంవత్సరం నాటికి మన దేశంలో భారతీయులచేత సదుపబడుతున్న ప్రెస్సులు 8కి మించి లేవు జమీందారు స్వంతంగా ముద్రణాలయాలను స్థాపించి, తమకు నచ్చిన గ్రంథాలను అచ్చువేయించు ఉండేవారు

యాభైసంవత్సరాల క్రితం వీరేశలింగం పంతులు గారు తమ స్వీయ చరిత్రలో వ్రాసిన ప్రకారం ఆ రోజుల్లో ఒక్క ప్రెస్సు కూడా లేదు.